# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 116 మంగళవారం 03-02-2026 పేజీలు : 4 వెల : 2/-

Website:- https://www.crimecounter.in/



క్రైమ్ కౌంటర్ News

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట్ జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


రాజకీయ వేధింపులు నశించాలి:

## కోదాడ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరాలి.



- 35 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులే విజయ ధంకా మోగించాలి.
- పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి.
- రికార్డు మెజారిటీ తో 31వ వార్డు కౌన్సిలర్ కుసుమ బాబు ను గెలిపించాలీ.
- పార్టీ అభ్యర్థుల గెలుపు కు కృషి చేసే వారందరికీ తప్పక గుర్తిస్తాం.
- పరస్పర సహాకారం, సమన్వయం తో పని చేయాలి.
- మంత్రి ఉత్తమ్ సహాకారం తో కోదాడ ను అభివృద్ధి లో అగ్ర స్థానంలో నిలుపుతా.
- కోదాడ ఎమ్మెల్యే శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 02 ( జిల్లా బ్యూరో)

కోదాడ మున్సిపాలిటీ 35 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి మంత్రి ఉత్తమ్ కు కానుకగా ఇవ్వాలీ.
కోదాడ 31 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయ ప్రారంభోత్సవం లో ఎమ్మెల్యే పద్మావతి.

కోదాడ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరాలనీ కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. సోమ వారం కోదాడ మున్సిపల్ పరిధిలోని 31వ వార్డు లో మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్నేని వెంకట్ రత్నం బాబు, స్థానిక వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కుసుమ వెంకట్ రత్నం బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయం ప్రారంభించి మాట్లాడారు. జరగబోయే 35 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులే విజయ ధంకా మోగించాలన్నారు. కార్యకర్తలు పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. స్థానిక 31వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు ను రికార్డు మెజార్టీ తో గెలిపించాలన్నారు.

పార్టీ అభ్యర్థుల గెలుపు కు కృషి చేసే వారందరికీ తప్పక గుర్తిస్తాం అన్నారు. మంత్రి ఉత్తమ్ గాని, తాను కానీ పార్టీ గెలుపు కోసం కృషి చేసే ప్రతి నాయకుడిని, కార్యకర్త ను అన్యాయం చేయం అన్నారు.

పరస్పర సహాకారం, సమన్వయం తో పని చేయాలనీ సూచించారు.

మంత్రి ఉత్తమ్ సహాకారం తో కోదాడ ను అభివృద్ధి లో అగ్ర స్థానంలో నిలుపుతా అన్నారు. ఇప్పటికే వేల కోట్ల రూపాయల నిధులు తెచ్చా అన్నారు. కోదాడ మున్సిపాలిటీ 35 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి మంత్రి ఉత్తమ్ కు కానుకగా ఇవ్వాలన్నారు. ప్రత్యర్థులు ప్రలోభాలను, మోస పూరిత, అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలన్నారు. 31వ వార్డు లో పరిపాలన అనుభవం, కష్ట పడే మనస్తత్వం ఉన్న ఎర్నేని వెంకటరత్నం బాబు సతీమణి కుసుమ బాబు ను గెలిపించాలన్నారు. బరిలో ఉన్న అభ్యర్థులు వార్డు లోని నాయకుల ను కార్యకర్తల్ని సమన్వయం చేసుకొని ప్రతి ఓటర్ కలిసి ఓటు అభ్యర్థించాలన్నారు. ప్రతి ఓటు విలువైనదే అన్నారు. ఎన్నికల పోటీలో నిర్లక్ష్యం వహించ వద్దన్నారు. ఎన్నికల ప్రచారం లో ప్రతిఒక్కరు దూసుక వెళ్లాలన్నారు. మాజీ సర్పంచ్ యెర్నేని వెంకటరత్నం బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ అభ్యర్థి కుసుమ బాబు, పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు, స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మహిళా సోదరీ, సోదరీమణులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## మహిళపై దాడి గొలుసు చోరీ కి యత్నం నడిగూడెం మండలం రామచంద్రపురం

క్రైమ్ కౌంటర్ న్యూస్ నడిగూడెం ఫిబ్రవరి 2 కోదాడ నియోజకవర్గ ప్రతినిధి



సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ నడిగూడెం మండల కేంద్రంలోని రామచంద్రపురం లో ఒంటరిగా వెళ్తున్న మహిళలపై చైన్ స్నాసర్లు బరితెగించారు. రామచంద్రపురం శివారులో ఒంటరిగా వెళ్తున్న ఓ మహిళను అడ్డగించిన దుండగులు, ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కొని ప్రయత్నం చేశారు. బాధితులు ధైర్యంగా ప్రతిఘటించి గొలుసును గట్టిగా పట్టుకోవడంతో దుండగులు పారిపోయారు. సుమారు రెండు తులాల మొక్క తెగి దుండగుల చేతికి చిక్కింది. మిగిలిన భాగాన్ని వదిలేసి వారు అక్కడ నుంచి పరారయ్యారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న 4వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పుట్ట బంతి శిరీష ఎల్లయ్య.



- మీ తోబుట్టుగా ఆశీర్వదించండి.
- వార్డు అభివృద్ధికి తోడ్పడండి.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, తమ్మరబండపాలెం. ఫిబ్రవరి 02 ( జిల్లా బ్యూరో )

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపల్ 4వ వార్డు తమ్మర లో బిఆర్ఎస్ పార్టీ 4వ వార్డ్ అభ్యర్థి పుట్టబంతి శిరీష ఎల్లయ్య గడప గడపకు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తూ, వార్డులో ఉన్న ప్రతి ఒక్క ఓటర్ మహాసేయులను ఆప్యాయతంగా పలకరిస్తూ, నేను మీ సహోదరిగా మీ ముందుకు వస్తున్నాను. నన్ను మీ తోబుట్టుగా ఆశీర్వదించి మన వార్డు అభివృద్ధికి తోడ్పడి, ప్రతి ఒక్కరూ నాకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి నన్ను మున్సిపాలిటీకి పంపించగలరని కోరుతూ, ప్రతి ఒక్క ఓటర్ ని అభ్యర్థించడం జరిగినది. ఈ సందర్భంగా 4వ వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్న పుట్టబంతి శిరీష ఎల్లయ్య మాట్లాడుతూ, మన 4వ వార్డ్ లో గల ప్రతి సమస్యను, మున్సిపల్ నుండి వచ్చే నిధులతో పరిష్కరిస్తానని, ఈ విధంగా మీకు సేవ చేసే బాధ్యతను నాకు ఇవ్వగలరని మన వార్డులో ఉన్న అందరి ఓటర్ సోదరి, సహోదరులకు నా యొక్క రెండు చేతులు జోడించి ప్రార్థిస్తున్నానని అన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న రెండో వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి బోడ చంద్రమోహన్.




మీ సహోదరుడిగా ఆశీర్వదించండి.

వార్డు అభివృద్ధికి తోడ్పడండి.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, తమ్మరబండపాలెం. ఫిబ్రవరి 02 ( జిల్లా బ్యూరో )

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపల్ రెండవ వార్డు లక్ష్మీపురం, తమ్మర లో బిఆర్ఎస్ పార్టీ రెండవ వార్డ్ అభ్యర్థి బోడ చంద్రమోహన్ గడప గడపకు ప్రచారాన్ని ముమ్మరం చేస్తూ, వార్డులో ఉన్న ప్రతి ఒక్క ఓటర్ ని ఆప్యాయతంగా పలకరిస్తూ, నేను మీ సహోదరుడిగా ముందుకు వస్తున్నాను. నన్ను ఆశీర్వదించి మన వార్డు అభివృద్ధికి తోడ్పడి. ప్రతి ఒక్కరూ నాకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి మున్సిపాలిటీకి పంపించగలరని కోరుతూ, ప్రతి ఒక్క ఓటర్ ని అభ్యర్థించడం జరిగినది. ఈ సందర్భంగా రెండో వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్న బోడ చంద్రమోహన్ మాట్లాడుతూ, మన రెండో వార్డ్ లో గల ప్రతి సమస్యను, మున్సిపల్ నుండి వచ్చే నిధులతో పరిష్కరిస్తానని, మన వార్డులో ఉన్న అందరి ఓటర్ మహాశయులకు నా యొక్క రెండు చేతులు జోడించి ప్రార్థిస్తున్నానని అన్నారు.

## నేరేడుచర్లలో బి ఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థికి గట్టి పోటీ




క్రైమ్ కౌంటర్ న్యూస్ నేరేడుచర్ల మండల రిపోర్టర్ పాశం లూకాస్ ఫిబ్రవరి 02

నేరేడుచర్ల మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులను ఇప్పటికే ప్రకటించాయి నేరేడుచర్ల మున్సిపల్ స్థానాన్ని జనరల్ రిజర్వేషన్ గా ప్రకటించడంతో గట్టి పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో నేరేడుచర్లలో మొత్తం 15 స్థానాలకు గాను కేవలం మూడు స్థానాలు జనరల్ రిజర్వేషన్ రాగ మూడు స్థానాలలో గట్టి పోటీ నెలకొన్నది. బిఆర్ఎస్ పార్టీ నుంచి చైర్మన్ అభ్యర్థి గా బరిలోకి దిగుతున్న దొండపాటి అప్పిరెడ్డి మూడో వార్డు నుంచి పోటీకి నిలబడగా గెలుపు సునాయాసమే అనుకున్న ప్రస్తుతం అదే ఎక్కువ పోటీగా ఉండి గత పాలకమండలిలో రెండు సంవత్సరాలు చైర్మన్ అభ్యర్థిగా ఉన్న బచ్చులకూరి ప్రకాష్ మంత్రి ఉత్తం తన ఆశీస్సులతో బరిలోకి దిగుతుండగా పోటి రసవత్తరమైనది. దొండపాటి అప్పిరెడ్డి సామాజిక వర్గం రెడ్డి కాగా ప్రకాష్ దళిత సామాజిక వర్గానికి చెందిన నాయకుడు. దీనికి తోడు సౌమ్యుడిగా గతంలో చేసిన పనులకు గుర్తింపు గల నేతగా ఉండటంతో గట్టి పోటీ ఉండదనుకున్న స్థానంలో సైతం బి ఆర్ ఎస్ కు కష్ట కాలం ఎదురుగా ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## 28వవ వార్డు అభివృద్ధి లక్ష్యంగా మీ సేవకురాలిగా పని చేస్తా ఆశీర్వదించండి.



హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రార్థన. జ్యోతి శ్రీనివాస్.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 02 ( జిల్లా బ్యూరో )

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపల్ పరిధిలోని 28వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి మీ సేవకురాలుగా కృషి చేస్తానని ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ 28వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి తోట జ్యోతి శ్రీనివాస్ అన్నారు. సోమవారం గడప గడపకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి వార్డుని అభివృద్ధి చేస్తానని తెలిపారు. 28 వార్డ్ లో ఉన్న అనేక మౌలిక సదుపాయాలను, వార్డు పరిశుభ్రత, మంచినీటి సరఫరా, విద్యుత్, డ్రైనేజ్, నూతన సిసి రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి వార్డు అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు హస్తం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో తోట ధనమూర్తి, కంబాల వీరబాబు, బండ్ల దాసు, కొమ్ము వెంకటేశ్వర్లు,, మహేష్, మామిడి పవన్, ఇటుకల నరసింహారావు, చింతల గోపి , నాగమణి , చింతల వెంకట్, నరసింహ చింతా శేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టిన యర్నేనీ కుసుమ బాబు.



- కోదాడ మునిసిపల్ 31వ వార్డులో గడప గడప కు ప్రచారం.
- ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తమ్ ల సహకారం తో వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ.
- అమూల్యమైన ఓటు ఇవ్వాలని ఓటర్ల కు అభ్యర్థన.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 02 ( జిల్లా బ్యూరో)

కోదాడ మునిసిపల్ 31వ వార్డులో అవార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యర్నేనీ కుసుమ బాబు మునిసిపల్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. వార్డు లో గడప గడప కు వెళ్లి ఓటర్లకు తమ ఓటు వేయాలని అభ్యర్థించారు.

ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తమ్ ల సహకారం తో వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు అమలు కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అన్నారు.వార్డు లో ఏ సమస్య ఉన్నా తప్పకుండా పరిష్కరిస్తా అన్నారు. వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా నన్నారు. వార్డు లో తమ ప్రతి ఒక్కరు ఓటు వేసి అశ్వీర దించాలన్నారు. రాజకీయాల్లో పూర్తి అనుభవం ఉన్న వ్యక్తులమని , ప్రజా సేవా కోసమే పని చేస్తున్నామన్నారు. కాగా వార్డు లో ఆమె ప్రచారానికి మంచి స్పందన వస్తుంది. స్థానికులు కుసుమ వెంకట్ రత్నం బాబు తమ వద్దకు వచ్చిందని ఆనందోత్సవాలు వ్యక్తం చేస్తూ తమ పూర్తి మద్దత్తు కుసుమ బాబు, ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ లకే నని సానుకూలత వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్. ధనమూర్తి, రావెళ్ల కృష్ణారావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళ సోదరీ సోదరీమణులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 25లోపు ఆ పని చేయండి..!

తెలంగాణలోని నిరుద్యోగులకు టీజీపీఎస్సీ బిగ్ అలర్ట్ ఇచ్చింది. ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు.. తమ వన్ టైమ్ రిజిస్ట్రేషన్ (ఓటీఆర్)ను అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. ఇటీవలి కాలంలో జరిగిన మార్పుల నేపథ్యంలో ఓటీఆర్‌పై కీలక అప్‌డేట్ ఇచ్చింది. ఇప్పటివరకు ఓటీఆర్‌లో 31.6 లక్షల మంది అభ్యర్థులు నమోదు చేసుకున్నారని.. ఇప్పుడు వారంతా ఈనెల 25 లోపు అప్‌డేట్ చేసుకోవాలని తెలిపింది. నిరుద్యోగులు వెబ్‌సైట్‌లో తమ వివరాలను అప్‌డేట్ చేసుకోవాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ( టీజీపీఎస్సీ ) కీలక సూచన చేసింది. ఈ సందర్భంగా వన్ టైమ్ రిజిస్ట్రేషన్ (ఓటీఆర్) అప్‌డేట్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. నిరుద్యోగ అభ్యర్థులు అందరూ.. డేటాను తప్పనిసరిగా అప్‌డేట్ చేసి.. ధృవీకరించుకోవాలని వెల్లడించింది. తెలంగాణలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ టీజీపీఎస్సీ.. గతంలోనే ఓటీఆర్ విధానాన్ని తీసుకొచ్చింది. ఈ ఓటీఆర్‌లో అభ్యర్థుల వ్యక్తిగత, విద్యకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఒకసారి అప్‌లోడ్ చేస్తే.. ఒక నంబర్ టీజీపీఎస్సీ కేటాయిస్తుంది. ఎప్పుడైనా టీజీపీఎస్సీ ఉద్యోగ నోటిఫికేషన్ రిలీజ్ చేస్తే.. ఆ ఓటీర్ నంబర్‌తో లాగిన్ అయి.. సంబంధిత పోస్టుకు అప్లై చేసుకునే సౌకర్యం కల్పించింది. దీంతో ప్రతీ జాబ్ నోటిఫికేషన్‌కు అభ్యర్థికి సంబంధించిన అన్ని వివరాలను ప్రతీసారి నింపాల్సిన అవసరం ఉండకుండా ఈ ఓటీఆర్‌ను తీసుకువచ్చారు.


2లో

# త్వరలో వరంగల్ ఎయిర్‌పోర్టు పనులు స్టార్ట్..

## ఫిబ్రవరి 25లోపు ఆ పని చేయండి..!




తెలంగాణలోని నిరుద్యోగులకు టీజీపీఎస్సీ బిగ్ అలర్ట్ ఇచ్చింది. ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు.. తమ వన్ టైమ్ రిజిస్ట్రేషన్ (ఓటీఆర్)ను అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. ఇటీవలి కాలంలో జరిగిన మార్పుల నేపథ్యంలో ఓటీఆర్‌పై కీలక అప్‌డేట్ ఇచ్చింది. ఇప్పటివరకు ఓటీఆర్‌లో 31.6 లక్షల మంది అభ్యర్థులు నమోదు చేసుకున్నారని.. ఇప్పుడు వారంతా ఈనెల 25 లోపు అప్‌డేట్ చేసుకోవాలని తెలిపింది. నిరుద్యోగులు వెబ్‌సైట్‌లో తమ వివరాలను అప్‌డేట్ చేసుకోవాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ( టీజీపీఎస్సీ ) కీలక సూచన చేసింది. ఈ సందర్భంగా వన్ టైమ్ రిజిస్ట్రేషన్ (ఓటీఆర్) అప్‌డేట్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. నిరుద్యోగ అభ్యర్థులు అందరూ.. డేటాను తప్పనిసరిగా అప్‌డేట్ చేసి.. ధృవీకరించుకోవాలని వెల్లడించింది. తెలంగాణలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ టీజీపీఎస్సీ.. గతంలోనే ఓటీఆర్ విధానాన్ని తీసుకొచ్చింది. ఈ ఓటీఆర్‌లో అభ్యర్థుల వ్యక్తిగత, విద్యకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఒకసారి అప్‌లోడ్ చేస్తే.. ఒక నంబర్ టీజీపీఎస్సీ కేటాయిస్తుంది. ఎప్పుడైనా టీజీపీఎస్సీ ఉద్యోగ నోటిఫికేషన్ రిలీజ్ చేస్తే.. ఆ ఓటీర్ నంబర్‌తో లాగిన్ అయి.. సంబంధిత పోస్ట్‌కు అప్లై చేసుకునే సౌకర్యం కల్పించింది. దీంతో ప్రతీ జాబ్ నోటిఫికేషన్‌కు అభ్యర్థికి సంబంధించిన అన్ని వివరాలను ప్రతీసారి నింపాల్సిన అవసరం ఉండకుండా ఈ ఓటీఆర్‌ను తీసుకువచ్చారు. ఓటీఆర్ నంబర్ ఆధారంగానే ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే సౌకర్యం కల్పించారు. ఇప్పటివరకు దాదాపు 31.56 లక్షల మంది అభ్యర్థులు ఈ ఓటీఆర్ నమోదు చేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే ఓటీఆర్ అప్‌డేట్ కోసం టీజీపీఎస్సీ అవకాశం కల్పించింది. ఇటీవల తెలంగాణలో షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ.. అభ్యర్థులు పొందిన విద్యార్హతల్లో మార్పులతోపాటు.. నిరుద్యోగ అభ్యర్థుల వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయడం కోసం వచ్చిన వినతుల నేపథ్యంలో ఓటీఆర్‌లో మార్పులు, చేర్పులకు టీజీపీఎస్సీ ఒక అవకాశాన్ని కల్పించింది. ఉద్యోగ నియామక ప్రక్రియలను మరింత వేగంగా పూర్తి చేయడం.. రిజల్ట్స్‌ను ప్రకటించడం, అపాయింట్‌మెంట్ ఆర్డర్లను సకాలంలో ఇవ్వడం, డేటాలో తేడాలు, సరిగా లేని దరఖాస్తుల వల్ల కలిగే ఆలస్యాలను నివారించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు టీజీపీఎస్సీ తెలిపింది. ఇందులో భాగంగానే నిరుద్యోగ అభ్యర్థులు అందరూ వారి పర్సనల్, విద్యా, కేటగిరీ వివరాలను మరోసారి ధృవీకరించుకోవాలని పేర్కొంది. అభ్యర్థులు కలిగి ఉన్న అన్ని అర్హతలను అప్‌డేట్ చేయాలని సూచించింది. తాజా కలర్ పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో సహా అన్ని సంబంధిత సర్టిఫికెట్‌లను మళ్లీ అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని వెల్లడించింది. టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ అయిన అందుబాటులో ఉన్న లింక్ ద్వారా ఈ ఓటీఆర్ అప్‌డేట్ చేసుకోవడం కోసం ఫిబ్రవరి 25వ తేదీ వరకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. ప్రతీ నిరుద్యోగ అభ్యర్థికి ఒక ఓటీఆర్ మాత్రమే ఉండాలని పేర్కొంది. కమిషన్, అభ్యర్థి రద్దు చేసే వరకు ఓటీఆర్ నంబర్ చెల్లుబాటులో ఉంటుందని స్పష్టం చేసింది. అభ్యర్థుల అదనపు అర్హతలు, ప్రస్తుత చిరునామా, ఈడబ్ల్యూఎస్ అర్హత, నాన్ క్రీమీ లేయర్, మొబైల్ నంబర్, ఈ-మెయిల్ ఐడీ మినహా.. మిగతా వివరాలను సవరించడం సాధ్యం కాదని టీజీపీఎస్సీ తేల్చి చెప్పింది. అభ్యర్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని తమ పూర్తి వివరాలను అప్‌డేట్ చేసుకోవాలని కమిషన్ సూచించింది. గడువులోగా అప్‌డేట్ చేసి, అవసరమైన సర్టిఫికెట్‌లను అప్‌లోడ్ చేసే అభ్యర్థులు మాత్రమే నోటిఫికేషన్‌లకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని కమిషన్ ఛైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు.

## వరల్డ్‌కప్‌కి అంతా సిద్ధం..




భారత్, శ్రీలంక సంయుక్తంగా నిర్వహించనున్న టీ 20 వరల్డ్ కప్ 2026 కోసం జట్లు తమ స్క్వాడ్‌లను ప్రకటించాయి. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరిగే ఈ మెగా టోర్నీలో 20 జట్లు పాల్గొంటాయి. భారత్, పాకిస్థాన్, అమెరికా, నమీబియా, నెదర్లాండ్స్ గ్రూప్ - ఏలో ఉన్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ తొలి మ్యాచ్ అమెరికాతో ఆడనుంది. భారత్ - పాకిస్థాన్ మ్యాచ్‌పై మాత్రం ఇంకా గందరగోళం నెలకొంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా నిర్వహించనున్న ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026 కోసం జట్లు క్రమంగా తమ స్క్వాడ్‌లను ప్రకటించాయి. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరిగే ఈ మెగా టోర్నీలో మొత్తం 20 జట్లు పాల్గొననున్నాయి. భారత్‌లో ఐదు వేదికలు, శ్రీలంకలో మూడు స్టేడియాల్లో మొత్తం 55 మ్యాచ్‌లు జరగనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ అయిన భారత్, ముంబైలో అమెరికాతో తొలి మ్యాచ్ ఆడనుంది. ఫిబ్రవరి 15న కొలంబోలో జరిగే భారత్ - పాకిస్తాన్ మ్యాచ్‌పై మాత్రం గందరగోళం నెలకొంది. పాకిస్తాన్ జట్టు తన మ్యాచ్‌లన్నింటినీ శ్రీలంకలోనే ఆడనుంది. ఐసీసీ నిబంధనల ప్రకారం అన్ని దేశాలు తమ తుది జట్లను ప్రకటించాయి.



వరంగల్ మామునూరు విమానాశ్రయ పునరుద్ధరణ పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇప్పటికే భూసేకరణ పూర్తయిందని.. డీపీఆర్ వచ్చిన తర్వాత పనులు మొదలవుతాయని వెల్లడించారు. కాగా, ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 300 ఎకరాల భూమిని కేంద్ర మంత్రిత్వ శాఖకు అప్పగించింది. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. కాగా, రెండేళ్లన్నరలో ఈ ఎయిర్‌పోర్టు నిర్మాణం పూర్తవుతుందని అంచనా. తెలంగాణలో హైదరాబాద్ తర్వాత అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం వరంగల్. వరంగల్ వాసుల దశాబ్దాల కలను సాకారం చేసేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలోనే మామునూర్ విమానాశ్రయం పునరుద్ధరణ పనులు ఈ ఏడాది పట్టాలెక్కించేందుకు సిద్ధమవుతోంది. ఈ మేరకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వివరాలు వెల్లడించారు. త్వరలోనే వరంగల్ ఎయిర్ పోర్ట్ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు.

### త్వరలో పనులు స్టార్ట్..

ఆదివారం (ఫిబ్రవరి 1) ఢిల్లీలో మాట్లాడిన రామ్మోహన్ నాయుడు.. వరంగల్ ఎయిర్ పోర్ట్‌కు కావాల్సిన భూమి సేకరణ ప్రక్రియ పూర్తి అయింది అని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆ భూమిని.. విమానయాన శాఖకు అప్పగించిందని వెల్లడించారు. డీటేల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్) వచ్చిన తర్వాత వరంగల్ విమానాశ్రయ పనులు ప్రారంభిస్తామని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. కాగా, వరంగల్ విమానాశ్రయ విస్తరణను కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అందుకు అవసరమైన భూసేకరణ కోసం ఇప్పటికే నిధులను కేటాయించింది. అంతేకాకుండా పాత నిబంధనలను సడలించి పనులు మొదలుపెట్టేందుకు సిద్ధమైంది. ఈ ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ జిల్లాల ముఖచిత్రం పూర్తిగా మారిపోనుంది.

### భూములు అప్పగించిన రాష్ట్ర ప్రభుత్వం..

కాగా, మామునూరు విమానాశ్రయాన్ని తిరిగి ప్రారంభించడానికి అవసరమైన 300 ఎకరాల భూమిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖకు అప్పగించింది. దీనికి సంబంధించిన పత్రాలను బేగంపేట విమానాశ్రయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు అందజేశారు. విమానాశ్రయ అభివృద్ధికి అయ్యే మొత్తం ఖర్చును ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా భరించనుంది. కాగా, వరంగల్ ఎయిర్‌పోర్టు నిర్మాణం.. పనులు ప్రారంభమైన నాటి నుంచి రెండేళ్లన్నర లోపు పూర్తవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. భూమిని అప్పగించిన సందర్భంగా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడారు. తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మామునూరు విమానాశ్రయానికి అవసరమైన 300 ఎకరాల భూమిని సేకరించినట్లు తెలిపారు. దీనికి రూ. 295 కోట్లు ఖర్చు అయినట్లు వెల్లడించారు. అయితే ఈ విమానాశ్రయం అభివృద్ధిపై 2007లోనే ఏఏఐతో ఒప్పందం కుదిరిందని చెప్పిన భట్టి.. ఆ తర్వాత ఈ ప్రాజెక్టు ఏళ్ల తరబడి ముందుకు కదలలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఈ ప్రాజెక్టుకు అధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు. ఇదే కాకుండా కొత్తగూడెం, ఆదిలాబాద్ వంటి టైర్-2 నగరాల్లో కూడా విమానాశ్రయాలు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరిందని భట్టి విక్రమార్క తెలిపారు. దీనిపై కేంద్రం సానుకూలంగా స్పందించడం సంతోషకరమని అన్నారు.

## పిలిస్తే సిట్ విచారణకు వెళ్తా



ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎం కేసీఆర్‌ను సిట్ విచారించడంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత స్పందించారు. సిట్ విచారణలో ఏంజరిగిందో కేసీఆర్ చెప్తారని అనుకుంటున్నని తెలిపారు. రెండేళ్లవుతున్నా.. ఫోన్ ట్యాపింగ్ కేసు ముగింపునకు రావట్లేదన్నారు. తన ఫోన్, భర్త ఫోన్లు ట్యాప్ చేశారని అనుమానాలున్నాయని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు తెలంగాణలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఇప్పటికే పలువురు మాజీ పోలీస్ అధికారులతో పాటు, పోలీస్ అధికారులను అరెస్టు చేశారు. ఇక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను సైతం సిట్ అధికారులు ఆదివారం విచారించారు. ఈ నేపథ్యంలో ఫోన్ ట్యాపింగ్ కేసుపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక కామెంట్స్ చేశారు. రెండేళ్లవుతున్నా సిట్ విచారణ ముగింపునకు రావడం లేదని అన్నారు. విచారణ త్వరగా ముగిసి దోషులకు శిక్ష పడేలా చూడాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన కవిత.. సిట్ విచారణలో ఏం జరిగిందో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్తారని భావిస్తున్నట్లు వెల్లడించారు. సిట్ విచారణను తప్పుపడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడటం సరికాదని హితవు పలికారు. చట్టాలను అందరూ గౌరవించి.. సహకరించాలన్నారు. గుంట నక్కలతో కలిసి అధికార కాంగ్రెస్ డ్రామాలాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనతో పాటు నా భర్త ఫోన్లు ట్యాప్ చేశారనే అనుమానాలున్నాయిని ఆరోపణలు చేశారు. ఒకే వేళ సిట్ అధికారులు విచారణకు పిలిస్తే తప్పకుండా వెళ్లి సహకరిస్తానని కవిత వెల్లడించారు. కాగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పటి ప్రతిపక్ష నేతలు, వ్యాపారులు, ప్రముఖుల ఫోన్లు ట్యాప్ చేయించదనే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే.. ఈ వ్యవహారంపై సిట్ ఏర్పాటు చేశారు. అప్పటి ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన పలువురు పోలీస్ ఉన్నతాధికారులను అరెస్టు చేసి విచారించారు. ఇక బీఆర్ఎస్ హయంలో మంత్రిగా పని చేసిన హరీష్ రావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ రావులను విచారించటంతో పాటు.. బాధితులుగా ఉన్న ఎంపీలు ఈటల రాజేందర్, కేంద్ర మంత్రి బండి సంజయ్ తదితరుల నుంచి వాంగ్మూలం తీసుకున్నారు. ఆదివారం కేసీఆర్‌ను విచారించిన సిట్ అధికారులు పలు కీలక ప్రశ్నలు సంధించారు. ఈ నేపథ్యంలోనే తాజాగా కవిత తమ ఫోన్లు సైతం ట్యాపింగ్‌కు గురై ఉంటాయని సంచలన ఆరోపణలు చేశారు.

## బడ్జెట్‌లో తెలంగాణకు గుడ్‌న్యూస్..



బడ్జెట్‌లో తెలంగాణకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పిందని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు సంబంధించి హైస్పీడ్ డైమండ్ కారిడార్ ప్రాజెక్టు ప్రతిపాదనలో ఉన్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే.. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు 2 గంటల్లోనే చేరుకోవచ్చని పేర్కొన్నారు. ఈసారి బడ్జెట్‌లో తెలంగాణకు రూ.5454 కోట్లు కేటాయించినట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వివరించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల మధ్య నిర్మించనున్న హైస్పీడ్ కారిడార్ ప్రాజెక్టుతో.. మూడు రాష్ట్రాల మధ్య ఆర్థిక, హెల్త్ టూరిజం బాగా డెవలప్ అవుతుందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయింపులు, ప్రాజెక్టులకు సంబంధించి కీలక విషయాలను అశ్వినీ వైష్ణవ్ మీడియాతో పంచుకున్నారు. ఈ 2026-27 బడ్జెట్‌లో తెలంగాణలో రైల్వేల కోసం ఏకంగా రూ.5,454 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. ఈ హైస్పీడ్ రైళ్ల ప్రాజెక్టు.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని పేర్కొన్నారు. కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రాల రైల్వే అధికారులు, అన్ని రాష్ట్రాల మీడియాతో అశ్వినీ వైష్ణవ్ వర్చువల్ భేటీ నిర్వహించారు. ఈ సమావేశంలో తాజాగా రైల్వే బడ్జెట్ కేటాయింపులు, హైస్పీడ్ బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులు, ఆయా రాష్ట్రాల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనులపై వివరాలను వెల్లడించారు. ఈ బడ్జెట్‌లో తెలంగాణకు రూ.5454 కోట్లు రైల్వేలకు కేటాయించినట్లు తెలిపారు. హైదరాబాద్ నుంచి ప్రముఖ నగరాలైన చెన్నై, పుణె, బెంగళూరులకు 3 హైస్పీడ్ రైళ్లు రానున్నాయని వెల్లడించారు. ఈ రైళ్లు అందుబాటులోకి వస్తే.. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు కేవలం 2 గంటల్లోనే వెళ్లవచ్చని తెలిపారు. అదే హైదరాబాద్ నుంచి పుణెకు 1.55 గంటల్లోనే.. హైదరాబాద్ నుంచి చెన్నైకి 2.55 గంటల్లో వెళ్లొచ్చని తెలిపారు. ఈ హైస్పీడ్ రైళ్లు గంటకు 350 కిలోమీటర్ల వేగంతో పట్టాలపై దూసుకెళ్తాయని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు. ఇక ఈ బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు రూ.10,134 కోట్లు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం రూ. 92,649 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని చెప్పారు. చెన్నై-హైదరాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్ట్.. ఆంధ్రప్రదేశ్‌కు కూడా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఇప్పటికే ఏపీ 100 శాతం ఎలక్ట్రిఫైడ్ రైల్వే లైన్లు కలిగిన రాష్ట్రంగా నిలిచిందని స్పష్టం చేశారు.




# టీ20-ప్రపంచకప్

## జస్ప్రీత్ బుమ్రా ..అత్యంత చెత్త బౌలింగ్ 0/58...




టీ20 ప్రపంచకప్‌కు 2026 ముందు జరిగిన కీలక సిరీస్‌లో టీమిండియా స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా తన కెరీర్‌లోనే అత్యంత చెత్త బౌలింగ్ ప్రదర్శన కనబరిచాడు. త్రివేండ్రం వేదికగా జరిగిన ఆఖరి టీ -20లో నాలుగు ఓవర్లలో 58 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. ఈ సిరీస్‌లో భారత బౌలర్లు భారీగా పరుగులు సమర్పించుకున్నారు. ఇదే మ్యాచ్‌లో అర్ష్‌దీప్ సింగ్ 5 వికెట్లు తీసినా 51 పరుగులు సమర్పించుకున్నాడు. టీమిండియా స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా కెరీర్‌లోనే చెత్త బౌలింగ్ రికార్డును నమోదు చేశాడు. టీ20 వరల్డ్‌కప్ ముందు జరిగిన కీలక టోర్నీలో బుమ్రా తేలిపోయాడు. టీ20 వరల్డ్‌కప్ 2024లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు దక్కించుకున్న బుమ్రా.. ఈ టోర్నీలో ఎలా రాణిస్తాడు అనేది పెద్ద ప్రశ్నగా మారింది. త్రివేండ్రం వేదికగా జరిగిన ఆఖరి టీ20లో బుమ్రా బౌలింగ్ ప్రదర్శన చూసి అందరూ ఆశ్చర్యపోయారు.టీమిండియా బ్యాటర్లు దుమ్మురేపే ప్రదర్శన చేస్తుంటే.. బౌలర్లు మాత్రం దారుణంగా విఫలమవుతున్నారు. ఈ సిరీస్‌లో భారత్ గెలిచిన మ్యాచ్‌లన్నీ బ్యాటర్ల పుణ్యమే. భారత పేస్ బౌలర్లు బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ , హర్షిత్ రాణా ఈ ముగ్గురూ ఈ సిరీస్‌లో భారీగా పరుగులు సమర్పించుకున్నారు. త్రివేండ్రం టీ20లో అర్ష్‌దీప్ 5 వికెట్లు తీసినా 50కి పైగా పరుగులు సమర్పించుకోవాల్సి వచ్చింది.జస్ప్రీత్ బుమ్రా నాలుగు ఓవర్లలో ఏకంగా 58 పరుగులు ఇచ్చాడు. కనీసం ఒక్క వికెట్ కూడా దక్కించుకోలేకపోయాడు. బుమ్రా వేసిన ఒక ఓవర్‌లో డారిల్ మిచెల్ వరుస బౌండరీలతో అందర్నీ ఆశ్చర్యపరిచాడు. ఇన్నింగ్స్ 14వ ఓవర్ మొదటి బంతిని ఫోర్‌గా మలిచిన మిచెల్, వరుసగా రెండు బంతుల్ని సిక్సర్లుగా బాదాడు. ఆ తర్వాత సింగిల్ రాగా బెవాన్ జాకబ్స్ వెంటనే బౌండరీ బాదాడు. ఆ ఓవర్‌లో 4, 6, 6, 1, 4, 1తో 22 పరుగులు వచ్చాయి. బుమ్రా కెరీర్‌లోనే అత్యంత ఖరీదైన ఓవర్‌గా నిలవడమే కాకుండా, 4 ఓవర్లలో 58 పరుగులు ఇచ్చి అత్యంత చెత్త బౌలింగ్‌గా నిలిచింది.ఈ మ్యాచ్‌లో అర్ష్‌దీప్ సింగ్ నాలుగు ఓవర్లలో 51 పరుగులు ఇచ్చి ఐదు వికెట్లు తీసుకున్నాడు. జస్ప్రీత్ బుమ్రా 4 ఓవర్లలో 58, వరుణ్ చక్రవర్తి 4 ఓవర్లలో 36 పరుగులు 1 వికెట్, అక్షర్ పటేల్ 4 ఓవర్లలో 33 పరుగులు 3 వికెట్లు పడగొట్టాడు. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 271/5 పరుగులు చేయగా..



- ఫిబ్రవరి 7 నుంచి టీ20 వరల్డ్‌కప్ ప్రారంభం
- ఈ మెగా టోర్నీలో పాల్గొననున్న 20 జట్లు
- భారత్ - పాకిస్తాన్ మ్యాచ్‌పై మాత్రం గందరగోళం




భారత్, శ్రీలంక సంయుక్తంగా నిర్వహించనున్న టీ 20 వరల్డ కప్ 2026 కోసం జట్లు తమ స్క్వాడ్‌లను ప్రకటించాయి. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరిగే ఈ మెగా టోర్నీలో 20 జట్లు పాల్గొంటాయి. భారత్, పాకిస్థాన్, అమెరికా, నమీబియా, నెదర్లాండ్స్ గ్రూప్ - ఏలో ఉన్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ తొలి మ్యాచ్ అమెరికాతో ఆడనుంది. భారత్ - పాకిస్థాన్ మ్యాచ్‌పై మాత్రం ఇంకా గందరగోళం నెలకొంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా నిర్వహించనున్న ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026 కోసం జట్లు క్రమంగా తమ స్క్వాడ్‌లను ప్రకటించాయి. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరిగే ఈ మెగా టోర్నీలో మొత్తం 20 జట్లు పాల్గొననున్నాయి. భారత్‌లో ఐదు వేదికలు, శ్రీలంకలో మూడు స్టేడియాల్లో మొత్తం 55 మ్యాచ్‌లు జరగనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ అయిన భారత్, ముంబైలో అమెరికాతో తొలి మ్యాచ్ ఆడనుంది. ఫిబ్రవరి 15న కొలంబోలో జరిగే భారత్ - పాకిస్తాన్ మ్యాచ్‌పై మాత్రం గందరగోళం నెలకొంది. పాకిస్తాన్ జట్టు తన మ్యాచ్‌లన్నింటినీ శ్రీలంకలోనే ఆడనుంది. ఐసీసీ నిబంధనల ప్రకారం అన్ని దేశాలు తమ తుది జట్లను ప్రకటించాయి.గ్రూప్ ఏలో భారత్, పాకిస్థాన్, నెదర్లాండ్స్, నమీబియా, యూఎస్ఏ జట్లు ఉన్నాయి. భారత జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీ వహించనుండగా, ఇషాన్ కిషన్, హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా, రింకూ సింగ్ వంటి కీలక ఆటగాళ్లు జట్టులో ఉన్నారు. పాకిస్తాన్ జట్టుకు సల్మాన్ అలీ ఆఘా నాయకత్వం వహించనుండగా, బాబర్ ఆజం, షాహీన్ అఫ్రిది, షదాబ్ ఖాన్ ప్రధాన బలంగా నిలవనున్నారు. గ్రూప్ బీలో ఆస్ట్రేలియా, శ్రీలంక, జింబాబ్వే, ఐర్లాండ్, ఒమన్ ఉన్నాయి. ఆస్ట్రేలియా జట్టుకు మిచెల్ మార్ష్ కెప్టెన్‌గా వ్యవహరిస్తుండగా, మ్యాక్స్‌వెల్, ట్రావిస్ హెడ్, స్టోయినిస్ వంటి స్టార్ ఆటగాళ్లు జట్టులో చోటు దక్కించుకున్నారు. శ్రీలంక మాత్రం ఇంకా తుది జట్టును ప్రకటించలేదు.గ్రూప్ సీలో ఇంగ్లాండ్, వెస్ట్ ఇండీస్, ఇటలీ, నేపాల్, స్కాట్లాండ్ ఉన్నాయి. ఇంగ్లండ్‌కు హ్యారీ బ్రూక్ కెప్టెన్‌గా ఉన్నాడు. బట్లర్, ఆర్చర్, సామ్ కరన్ లాంటి అనుభవజ్ఞులు జట్టులో ఉన్నారు. వెస్ట్ ఇండీస్ కూడా బలమైన బ్యాటింగ్, బౌలింగ్‌తో టోర్నీలో పోటీ ఇవ్వనుంది. గ్రూప్ డీలో దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, అఫ్ఘనిస్తాన్, కెనడా, యూఏఈ జట్లు ఉన్నాయి. దక్షిణాఫ్రికాకు ఐడెన్ మార్క్‌రమ్ నాయకత్వం వహిస్తుండగా, రబాడా, డికాక్, మిల్లర్ ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నారు. న్యూజిలాండ్‌కు మిచెల్ సాంట్నర్ కెప్టెన్‌గా ఉన్నాడు. అఫ్ఘనిస్తాన్ జట్టులో రషీద్ ఖాన్ కీలక పాత్ర పోషించనున్నాడు.

## ★ పాక్‌కు కళ్లెం వేసి.. సెమీస్‌లోకి భారత్ అండర్19 జట్టు ★






భారత్ అండర్-19 జట్టు.. పాకిస్థాన్ అండర్-19ను టోర్నమెంట్ నుంచి ఎలిమినేట్ చేస్తూ అండర్-19 వరల్డ్ కప్ 2026 సెమీ ఫైనల్‌కు అర్హత సాధించింది. బులవాయోలోని క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జరుగుతున్న కీలక మ్యాచ్‌లో అయుష్ మాత్రే లీడ్ చేస్తున్న భారత్ అవసరమైన ఫలితాన్ని సాధించింది. సెమీస్ రేసులో నిలవాలంటే పాకిస్థాన్ 253 పరుగుల లక్ష్యాన్ని 33.3 ఓవర్లలోపు ఛేదించాల్సి ఉండగా, భారత బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి ఆ లక్ష్యాన్ని అడ్డుకున్నారు. ఛేజ్ కొనసాగుతున్న సమయంలో పాకిస్థాన్ ఐదు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. దీంతో నెట్ రన్‌రేట్ పరంగా భారత్ ఆధిక్యం సాధించి చివరి నాలుగులోకి దూసుకెళ్లింది.ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత ఓవర్లలో 252 పరుగులు చేసింది. ఈ ఇన్నింగ్స్‌లో వేదాంత్ త్రివేది ఓపికగా ఆడుతూ 98 బంతుల్లో 68 పరుగులు చేసి జట్టుకు బేస్ వేశారు. చివర్లో కానిష్క్ చౌహాన్, ఖిలాన్ పటేల్‌లు వేగంగా ఆడుతూ ఇన్నింగ్స్‌కు ఊపు ఇచ్చారు. కానిష్క్ (29 బంతుల్లో 35), ఖిలాన్ (15 బంతుల్లో అజేయంగా 21) కలిసి కేవలం 5.1 ఓవర్లలో 50 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ విజయంతో భారత్ సెమీ ఫైనల్‌కు చేరగా, పాకిస్థాన్ వరల్డ్ కప్ ప్రయాణానికి తెరపడింది. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత ఓవర్లలో 252 పరుగులు చేసింది. ఈ ఇన్నింగ్స్‌లో వేదాంత్ త్రివేది ఓపికగా ఆడుతూ 98 బంతుల్లో 68 పరుగులు చేసి జట్టుకు బేస్ వేశారు. చివర్లో కానిష్క్ చౌహాన్, ఖిలాన్ పటేల్‌లు వేగంగా ఆడుతూ ఇన్నింగ్స్‌కు ఊపు ఇచ్చారు. కానిష్క్ (29 బంతుల్లో 35), ఖిలాన్ (15 బంతుల్లో అజేయంగా 21) కలిసి కేవలం 5.1 ఓవర్లలో 50 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ విజయంతో భారత్ సెమీ ఫైనల్‌కు చేరగా, పాకిస్థాన్ వరల్డ్ కప్ ప్రయాణానికి తెరపడింది. 253 పరుగుల ఛేజ్‌ను 33.3 ఓవర్లలోపు పూర్తి చేయాల్సిన పాకిస్థాన్ అండర్-19 జట్టును భారత బౌలర్లు అడ్డుకున్నారు. అయుష్ మాత్రే లీడ్ చేస్తున్న భారత్ అండర్-19 కీలక మ్యాచ్‌లో పాక్‌ను ఎలిమినేట్ చేస్తూ అండర్-19 వరల్డ్ కప్ 2026 సెమీ ఫైనల్‌కు అర్హత సాధించింది.

# సినిమా

# రామ్ చరణ్‌కు అల్లు అర్జున్ విషెస్..



రామ్ చరణ్ – ఉపాసన దంపతులకు కవల పిల్లలు జన్మించిన సందర్భంగా హీరో అల్లు అర్జున్ శుభాకాంక్షలు తెలిపారు. చరణ్ దంపతులు మరోసారి తల్లిదండ్రులు కావడంపై సంతోషం వ్యక్తం చేస్తూ. చిరంజీవి ముఖంలో గర్వం, ఆనందం స్పష్టంగా కనిపిస్తున్నాయని బన్నీ పేర్కొన్నారు. కుటుంబ సభ్యులందరి నవ్వులు చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందని, ఈ కొత్త ప్రారంభానికి ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. మెగా హీరో రామ్ చరణ్ – ఉపాసన కొణిదెల దంపతులకు కవల పిల్లలు పుట్టిన సంగతి తెలిసిందే. జనవరి 31న ఉపాసన ఒక పాప, ఒక బాబుకు జన్మనిచ్చారు. మెగా ఫ్యామిలీలోకి కొత్త సభ్యులు వచ్చిన సందర్భంగా సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. తాజాగా చరణ్‌కు అల్లు అర్జున్ విషెస్ అందజేశారు. నవ్వులతో నిండిన కుటుంబాన్ని చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ మేరకు ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. "మరోసారి వండర్ ఫుల్ తల్లిదండ్రులు అయినందుకు రామ్ చరణ్ – ఉపాసన కొణిదెల దంపతులకు అభినందనలు. ఎంతో ఆనందంగా, సెలబ్రేషన్స్ వాతావరణం నెలకొంది. చిరంజీవి గారి ముఖంలో, చిట్టిక్క ముఖంలో ఆ గర్వం, సంతోషం స్పష్టంగా కనిపిస్తున్నాయి. కుటుంబ సభ్యులందరి నవ్వుతున్న ముఖాలను చూసి చాలా సంతోషంగా ఉంది. ఆ చిన్నారులు తమ రాకతో ఈ ప్రపంచంలోకి ఎంతో ఆనందాన్ని తీసుకువచ్చారు. ఈ అందమైన కొత్త ప్రారంభానికి రెట్టింపు ప్రేమ, రెట్టింపు ఆనందం" ని అల్లు అర్జున్ పేర్కొన్నారు. మెగా – అల్లు ఫ్యామిలీల మధ్య దూరం పెరిగిందని గత కొంతకాలంగా రూమర్స్ ప్రచారంలో ఉన్నాయి. సోషల్ మీడియాలో ఇరు వర్గాల అభిమానులు నిత్యం ఒకరినొకరు ట్రోల్ చేసుకుంటూ, ఫ్యాన్ వార్స్ చేసుకుంటూ ఉంటారు. ముఖ్యంగా బన్నీ – చెర్రీ ఫ్యాన్స్ మధ్య నెట్టింట ఆధిపత్య పోరు నడుస్తూ ఉంటుంది. కానీ రామ్ చరణ్ – అల్లు అర్జున్ మాత్రం కలిసినప్పుడు బాగానే ఉంటారు. ఇద్దరూ పలు సందర్భాల్లో ఒకరిపై ఒకరు ప్రేమాభిమానాలు చూపించుకున్నారు. అల్లు శిరీష్ ఎంగేజ్మెంట్ కి కొణిదెల ఫ్యామిలీ మొత్తం అటెండ్ అయింది. ఇటీవల 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా సక్సెస్ సాధించినందుకు అల్లు అర్జున్ అభినందనలు తెలియజేశారు. ఇప్పుడు రామ్ చరణ్ కు కవలలు పుట్టినందుకు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు చెప్పారు. ఇంతకముందు నిర్మాత అల్లు అరవింద్ కూడా చరణ్ దంపతులకు విషెస్ తెలిపారు.

# ధనుష్‌కి జంటగా సాయి పల్లవి..




ధనుష్ 55వ చిత్రంలో హీరోయిన్లుగా శ్రీలీల, సాయి పల్లవి నటిస్తున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. 'మారి 2' చిత్రంలో ధనుష్–సాయి పల్లవి కెమిస్ట్రీకి మంచి గుర్తింపు రాగా, ఇప్పుడు 'అమరన్' ఫేమ్ రాజ్ కుమార్ పెరియస్వామి దర్శకత్వంలో ఈ హిట్ కాంబో రిపీట్ కావడం విశేషం. వాస్తవ సంఘటనల ఆధారంగా ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ధనుష్ స్వీయ నిర్మాణంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. ధనుష్ – సాయి పల్లవి జంటగా నటించిన చిత్రం 'మారి 2'. ఇది 'మారి' మూవీకి సీక్వెల్. 2018లో వచ్చిన ఈ యాక్షన్ డ్రామా.. ఆశించిన స్థాయిలో ఆడలేదు. కానీ ధనుష్ – సాయి పల్లవి మధ్య కెమిస్ట్రీ ఆడియన్స్ ను ఆకట్టుకుంది. సినిమాలో వీరు కలిసి చేసిన 'రౌడీ బేబీ' సాంగ్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. అందుకే ఈ కాంబోలో మరో సినిమా వస్తే చూడాలని అభిమానులు ఆశ పడుతున్నారు. ఈ నేపథ్యంలో 'మారి 2' జోడీ మరోసారి తెరపై సందడి చేయడానికి రెడీ అయింది. ధనుష్ హీరోగా రాజ్ కుమార్ పెరియస్వామి దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇది ధనుష్ కు 55వ సినిమా. 'అమరన్' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత ఆయన రూపొందిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. 'ఇ 55' అనే వర్కింగ్ టైటిల్ తో సెట్స్ మీదకు వెళ్తున్న ఈ మూవీలో హీరోయిన్ గురించి గత కొన్ని రోజులుగా అనేక వార్తలు ప్రచారంలో ఉన్నాయి. ఇటీవలే ధనుష్ సరసన శ్రీలీల కథానాయికగా నటిస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పుడు మరో హీరోయిన్ గా సాయి పల్లవిని ఎంపిక చేసినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.




# నా మాజీ ప్రియుడు అందుకే నాకు బ్రేకప్ చెప్పాడు

తమిళ హీరో ధనుష్, క్రికెటర్ శ్రేయస్ అయ్యర్, హిందీ నటుడు సిద్దార్థ్ చతుర్వేదిలతో డేటింగ్ రూమర్స్ ఎదుర్కొన్న హీరోయిన్ మృణాల్ ఠాకూర్.. 'దో దీవానే శహర్ మే' మూవీ ప్రమోషన్స్ లో భాగంగా నిర్వహించిన ఓ ఇంటర్వ్యూలో తన బ్రేకప్ స్టోరీ గురించి స్పందించింది. తాను నటి కావడం తన మాజీ ప్రియుడికి నచ్చలేదని, అందుకే తనతో రిలేషన్ బ్రేక్ చేసుకున్నాడని వెల్లడించింది. అలాంటి సంకుచిత మనస్తత్వం ఉన్న వ్యక్తితో విడిపోయినందుకు తానూ బాధపడటం లేదని పేర్కొంది. 'సీతారామం' సినిమాతో తెలుగు ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టిన అందాల భామ మృణాల్ ఠాకూర్ . ప్రస్తుతం పలు క్రేజీ ప్రాజెక్ట్స్ లో నటిస్తోంది. అయితే ఈ మధ్య కాలంలో మృణాల్ పర్సనల్ లైఫ్ గురించి అనేక రూమర్స్ ప్రచారంలో ఉన్నాయి. ఆమె ప్రేమ, పెళ్లి అంశాలకు సంబంధించి రోజుకో వార్త వైరల్ అవుతోంది. ఫలానా హీరోతో డేటింగ్ లో ఉందంటూ సోషల్ మీడియా కోడై కూసింది. ఈ నేపథ్యంలో మృణాల్ తాజాగా తన ఎక్స్ బాయ్‌ఫ్రెండ్ తో బ్రేకప్ స్టోరీ గురించి చెప్పింది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మృణాల్ ఠాకూర్ మాట్లాడుతూ.. తాను నటిని కావడం వల్లే తన మాజీ ప్రియుడు బ్రేకప్ చెప్పాడని, అతడితో రిలేషన్ షిప్ ముగిసిపోయినందుకు తానేమీ బాధ పడటం లేదని తెలిపింది. "నువ్వు చాలా ఇంపల్సివ్‌గా ఉంటావు. దాన్ని నేను హ్యాండిల్ చేయలేను. నువ్వు హీరోయిన్‌వి.. అది కూడా నాకు నచ్చదు' అని అన్నాడు. విడిపోవడానికి అది కూడా ఒక కారణం. ఆ రిలేషన్ కి బ్రేకప్ చెప్పినందుకు నేనేం బాధపడలేదు. అతడి మనస్తత్వం గురించి జాలి పడ్డాను. అలాంటివారితో కొనసాగడం కూడా కష్టమే. అందుకే విడిపోయాం. లేదంటే భవిష్యత్తులో పిల్లలు కూడా అదే భావనలతో పెరుగుతారు. అది నాకు ఇష్టం లేదు" అని మృణాల్ తెలిపారు. 'సీతారామం' సినిమాతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో 'సీత'గా చెరగని ముద్ర వేసుకున్న అందాల నటి మృణాల్ ఠాకూర్, ప్రస్తుతం దక్షిణాదిలో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్లలో ఒకరిగా కొనసాగుతున్నారు. వెండితెరపై తన అభినయంతో మ్యాజిక్ చేసే ఈ భామ, వ్యక్తిగత జీవితంలో మాత్రం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొన్నారు. తాజాగా ఆమె తన గత రిలేషన్‌షిప్ మరియు బ్రేకప్‌కు దారితీసిన పరిస్థితుల గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. గత కొంతకాలంగా మృణాల్ ఠాకూర్ పేరు సోషల్ మీడియాలో నిత్యం వార్తల్లో నిలుస్తోంది. ముఖ్యంగా ఆమె డేటింగ్ లైఫ్ గురించి రకరకాల రూమర్స్ ప్రచారంలో ఉన్నాయి. కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్, టీమ్ ఇండియా క్రికెటర్ శ్రేయస్ అయ్యర్, మరియు బాలీవుడ్ యంగ్ నటుడు సిద్ధార్థ్ చతుర్వేదిలతో ఆమె ప్రేమలో ఉందంటూ నెట్టింట పెద్ద ఎత్తున చర్చ ఎజరిగింది. అయితే, వీటన్నింటికీ ఫుల్‌స్టాప్ పెడుతూ తన కెరీర్ ఆరంభంలో ఎదురైన ఒక చేదు అనుభవాన్ని ఆమె పంచుకున్నారు. తన తాజా చిత్రం 'దో దీవానే శహర్ మే' ప్రమోషన్స్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న మృణాల్, తన పాత రిలేషన్‌షిప్ ఎందుకు ముగిసిందో వివరించారు. ఆమె మాటల ప్రకారం.. తన మాజీ ప్రియుడికి ఆమె ఒక నటి కావడం అస్సలు ఇష్టం లేదట. "నువ్వు చాలా ఇంపల్సివ్‌గా ఉంటావు. దాన్ని నేను హ్యాండిల్ చేయలేను. అన్నింటికంటే ముఖ్యంగా నువ్వు హీరోయిన్‌వి.. అది నాకు నచ్చడం లేదు" అని అతను ముఖం మీదే చెప్పేశాడట. ఈ విషయంపై మృణాల్ స్పందిస్తూ.. "అతడు నా వృత్తిని గౌరవించలేకపోయాడు. అందుకే మా రిలేషన్ ముగిసింది. అయితే దీని గురించి నేను ఏమాత్రం బాధపడటం లేదు. నిజానికి అతని సంకుచిత మనస్తత్వం గురించి నాకు జాలి వేసింది. కళను, వృత్తిని అర్థం చేసుకోలేని వ్యక్తితో జీవితం పంచుకోవడం అసాధ్యం. ఒకవేళ ఆ రిలేషన్ కొనసాగి ఉంటే, భవిష్యత్తులో మాకు పుట్టబోయే పిల్లలు కూడా అలాంటి ఆలోచనలతోనే పెరిగే అవకాశం ఉండేది. అది నాకు ఏమాత్రం ఇష్టం లేదు.



Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jaganannna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com